ANDHRA BHOOMI
SECUNDERABAD - ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—72124

Regd. No. H/SD-6

ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

బ్యాజువల్	249 సెం. మీ	వరకు సెం. మీ	రు 4.40
కంట్రాక్టు	250 సెం. మీ	12 నెలలకు	8.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.			4.40
ప్యానల్స్, క్యాజువల్			33.00
కంట్రాక్టు	120 ప్యానల్స్	12 నెలలు	27.50

(సరకార్డు 20% అదనం)
వివరాలకు, అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

Regd. No. H/SD-6

113166

శ్రీ వెంకటేశ్వర జువెల్రీ
పాత్ర వెంకటేశులు వారసులు
ప్రత్యేకత అద్భుత కాంతికోర్ ప్రకాశించు
1 అమెరికన్ అర్టు డైమండ్సు
2 స్విస్ సర్టిఫైడ్ వజ్రములు
ఫోన్ 7 [illegible]
[illegible]

సంపుటి : 14 సంచిక 252 • సికిందరాబాద్ 19—6—1974 బుధవారం • 4 పేజీలు : 18 పైసలు

కలీనిరోధ డైరెక్టర్ కార్యాలయం మరోవారంరోజులలో ప్రారంభం

గొడ్డుమాంసం కొవ్వు నెయ్యిగా చెలామణి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 18

గొడ్డు మాంసం నుండి తీసే కొవ్వును నెయ్యి కింద అమ్ముతున్న అన్ని సంస్థలూ తమ దృష్టికి వచ్చినట్లు ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు శాసనసభలో వెల్లడించారు.

నా ఆజ్ఞతను కాపాడి సంస్థలు నడుకు మంచిదిని ముందు వేసిన సందర్భాలలో కూడా, కొద్దిరోజుల తర్వాత ఆ నెయ్యి గబ్బు కొట్టినట్లు తనకు ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

కలీ నిరోధానికి పటుత్వం గట్టిగా ప్రయత్నిస్తున్న కొలదీ, కలీ వ్యాపారులు కూడా కొత్త పద్ధతులను అన్వేషిస్తున్నట్లు కనిపిస్తున్నదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఈనాడు ఎక్కడ చూసినా కలీమయం కావడంవల్ల వందసంవత్సరాల పూర్వంకంటె ఈనాడు బతుకుమరింత ప్రమాదకరమైనదని విధాన పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోటరామస్వామి అన్నారు.

సుబ్బారెడ్డికి రాష్ట్ర మంత్రిమండలి సన్మాన

హైదరాబాద్, జూన్ 18

[illegible] ఇటీవల హత్యకు గురైన ఉప ముఖ్యమంత్రి వి. వి. సుబ్బారెడ్డికి సంతాపాన్ని తెలియచేసింది. నేటి మంత్రిమండలి సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

ఐ.పి.ఎస్. అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 18

అత్యవసర వస్తువులు, మందులు కలీ నిరోధానికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ప్రత్యేక డైరెక్టరేట్ వారంరోజులలో పనిచేయడం ప్రారంభిస్తుంది.

ఈ డైరెక్టరేట్‌కు ఐ.పి.ఎస్. అధికారి ఒకరిని అధిపతిగా నియమిస్తారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఐ.ఎ.ఎస్ హోదాలో పనిచేస్తున్న అఖిలభారత అగ్రమార్కు పదవికి పదోన్నతి పొందబోతున్న ఒక సమర్థుడు ఇతడు అని పేర్కొంటూ ఇతడి రెక్టోరేట్‌ను ఏర్పాటు చేయడానికి నిశ్చయించినట్లు వివరించారు.

ఇప్పుడున్న శాసనాలు కటువుగా కలీ నిరోధానికి అమలులో పెట్టడానికి వీలుగా లేవని శాసన సంబంధమైనకొన్ని చిక్కులు ఎదురవుతున్నాయనీ ముఖ్యమంత్రి అన్నారు.

కలీని అరికట్టడానికి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో వ్యవహరిస్తుందనీ అరికట్టక పోతే అది పెద్ద పాపాలకే దారితీయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కలీ నిరోధంలో అగ్రమార్కు పదవి సంస్థలు ఎలా తోడ్పడుతున్నాయో ప్రజలకు వివరించాలని అయన పిలుపునిచ్చారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ కల్తీ కలిపేవారిపై ఎంత కఠినచర్య తీసుకోవడానికైనా ప్రభుత్వం వెనుదీయదన్నారు.

విధానపరిషత్ అధ్యక్షుడు శ్రీ రామస్వామి అధ్యక్షతవహిస్తూ దేశంలో అగ్రమార్కు శాఖలు ఏర్పాటు కావాలని సూచించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. పద్మాకరరెడ్డి మాట్లాడుతూ, కలీ నిరోధ శాసనాల ప్రభావం అతిస్వల్పంగా ఉందన్నారు.

కేంద్ర వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు శ్రీ ఎస్. వి. మూర్తివరరావు పనిచేస్తూ అగ్రమార్కు విధానాలు ఎలా సహకరించేదీ వివరించారు.

ఈ పరిశీలన 24వ తేదీవరకు కొనసాగుతుంది.

21 న విధానసభలో రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాద్, జూన్ 18

ఈనెల 21న విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఇటీవల ఢిల్లీపోటీ నుండి తిరిగొచ్చి ఆర్థికశాఖ ఆధ్వర్యంలో సిద్ధమవుతున్నదని ముఖ్యమంత్రి బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నారు.

మంత్రి మండలి సమావేశానంతరం నేడు ఈ విషయాన్ని తెలిపారు. విధాన భవనంలో బడ్జెట్‌ను మధ్యంతరపాలన సిబ్బందులతో ముఖ్యమంత్రి వి. కృష్ణమూర్తి నాయుడు ప్రతిపాదిస్తారు.

20వ తేదీన పార్లమెంటుయే విధానసభ బడ్జెట్ సమావేశం ఆగస్టు 17 వరకు కొనసాగుతుంది.

ఈ బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ అభివృద్ధి పథకాలు, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల విధాన లోపాలు (ఎన్నికల సవరణ బిల్లు, ఇతర ప్రభుత్వ బిల్లులు) పరిశీలనకు వస్తాయి.

బిలు లేకుండా సబ్సిడీలు అమ్మిన వర్తకునిపై కేసు

హైదరాబాద్ జూన్ 18

విజయవాడలోని జె. హోల్డ్ మార్కెట్‌లో బిలులు ఇవ్వకుండా సబ్సిడీలు అమ్మిన ఒక వర్తకునిపై విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసారు.

[illegible] రూపాయలు జరిమానా విధించి వివిధ రకాల సబ్సిడీలను అధికారులు అరికట్టడం నుండి స్వాధీనం చేసుకొన్నారు. వర్తకుడు అరెస్టు చేసారు.

నాటోకూటమి మంత్రుల సమావేశం

అటావా జూన్ 18 (ఎ.ఎ.పి.)

నాటోకూటమి మంత్రుల స్థాయి సమావేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది. "నాటో" 25వ వార్షికోత్సవ సందర్భంలో కూటమి లక్ష్యాలను పునరుద్ఘాటించే "అట్లాంటిక్ పత్రిక"కు సమావేశం తుది రూపు నిస్తున్నది.

జూరాల ప్రాజెక్టుసర్వే రెండేళ్లలో పూర్తి

కేంద్రంనుండి 40 కోట్ల సహాయానికి ప్రయత్నం చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

మహబూబ్‌నగర్, జూన్ 18

జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన సర్వేను రెండు సంవత్సరాలలోపూర్తిచేయించి, ప్రాజెక్టుకు ఖర్చయ్యే 40 కోట్ల రూపాయల మొత్తాన్ని కేంద్రంనుండి సంపాదించడానికి సాధ్యమైనంత శక్తులా ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న గద్వాలలో ఈ ప్రాజెక్టు మహాసభను ప్రారంభిస్తూ ప్రకటించారు.

రాష్ట్ర పూర్తికాలానికి, ప్రధాని మంత్రి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని కూడా ఆయన ప్రకటించారు.

శాసన సభ్యుడు శ్రీ పాలమూరు పులారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో నిరంతరం కరువుకు గురిఅవుతుందే విస్తృత ప్రాంతాలను జూరాల ప్రాజెక్టు సస్యశ్యామలం చేస్తుందని ఆయన అన్నారు.

సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించగానే భూ మిత్రాల చట్టాన్ని అమలు జరుపుతామని ఆయన అన్నారు.

గద్వాల, ఆలంపూర్ తాలూకాలలో సామూహిక కార్యక్రమ సమితి ప్రతిపాదన అమలుకోసం 50 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి ఈ సందర్భంలో చెప్పారు.

షెడ్యూల్డ్‌కులవారి కోసం ఏర్పాటు చేసిన పద్ధతిలోనా వెనుకబడిన కులాలవారి కోసం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఆయిన వెల్లడించారు.

పాలకులు సర్దుబాటుకు సిద్ధమైన సలాన్ని ముఖ్యమంత్రి తిరస్కరించారు.

గద్వాల్‌లో ఒకపాలిటెక్నిక్ కేంద్రానికి కూడా ఆయన శంకుస్థాపన చేసారు.

సహాయక దేశాలనుండి 110 కోట్ల డాలరు

ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి అశాభావం

న్యూఢిల్లీ, జూన్ 18 (పి.టి.ఐ)

1974-75 సంవత్సరంలో ఇండియాకు సహాయక సంస్థసభ్యత్వదేశాలనుండి 140 కోట్ల డాలర్ల రుణము లభించవచ్చునని ఆర్థికవ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ కాల్ సేథ్ ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

పసంగభ్యాంక్ అధ్యక్షుడైన పారిస్‌లో జరిగిన సహాయక దేశాల సమావేశంలో ఆయన పాల్గొని వచ్చారు.

ప్రాజెక్టేతర సహాయంగా ఇవ్వవలసిన మొత్తంలో 87 కోట్ల డాలరు మాత్రం ఇప్పుడు చెలించవలసిన అవసరం లేకుండా ఇవ్వగా సహాయక దేశాలసంస్థ అంగీకరించింది. ఇది తుది మొత్తంలో 46 శాతానికి సమానం.

ఉపసంహరణకైఅనధికార అభ్యర్థులపై నోటీసు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 18

విధానసభ నియోజక వర్గంనుండి విధాన పరిషత్తుకు ఎన్నుకోవడానికి పది స్థానాలకు నామినేషను వేసిన కాంగ్రెస్ వారంలోపు నామినేషన్ ఉపసంహరించుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు తెలిపారు.

ఈ పది స్థానాలలో ఎనిమిది స్థానాలకు పోటీ వేయడానికి కాంగ్రెస్ హైకమాండ్ అభ్యర్థులను నిలబెట్టింది. తొమ్మిదవ స్థానానికి తమ్మారెడ్డి అభ్యర్థి బలపరచడానికి కాంగ్రెస్ నిర్ణయించుకున్నది. పదవస్థానాన్ని కాంగ్రెస్ అభ్యర్థులకు వదలివేసింది.

ఈ ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతాయి. ఉపసంహరణకు చివరి తేదీ జూన్ 20. ఈ ఎన్నికలకు నామినేషన్ వేసిన వారిలో కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం పొందని అభ్యర్థులలో మాజీ మంత్రులు పస్తుత ఎం.ఎల్.సీలు ఉన్నారు. నేడు జరిగిన స్క్రూటినీలో 21 అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సవ్యంగా ఉన్నాయని తేలింది.

మంత్రులతొలగింపువార్త అసత్యమని బీహార్ ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, జూన్ 18 (పి.టి.ఐ)

తన మంత్రివర్గంలోని ఇద్దరు సభ్యులను తొలగించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు ఖండించారు.

పస్తుతం తలెత్తిన ఆలోచనలేవీ తనకు లేవని ఆయన పి.టి.ఐ. విలేకరితో అన్నారు.

గోదావరి బరాజ్‌కు ప్రపంచబ్యాంక్ సహాయం లభించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 18

ప్రస్తుతం నిర్మాణంలోఉన్న గోదావరి బరాజ్ నిర్మాణానికి 60 నుండి 80 శాతం వరకు ప్రపంచబ్యాంక్ రుణంగా ఇవ్వవచ్చు నని మధ్యతరహా ఇంజినీరింగ్ మంత్రి శ్రీ పి. శ్రీనివాసరావు నేడిక్కడ సూచన ప్రాయంగా చెప్పారు.

[illegible] ఇటీవల ఢిల్లీలో అంచనా వేసారని అయితే ఇది ఇప్పుడు 4వ కోట దాకా పెరిగిన దని పత్రికా ప్రతినిధులకు ఆయన చెప్పారు. 1978 నాటికి బరాజ్ నిర్మాణం పూర్తి కాగలదని నీరు. ఆయనట్టు విని యోగం పని శాతం పెరుగ గలదని ఆయన అన్నారు. ఇంతవరకు దీనిపై రెండు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయ్యాయి. వర్తమాన సంవత్సరం బడ్జెట్‌లో 2 కోట్ల 80 లక్షలు మాత్రమే కేటాయించారు శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

జె. వి. టిటార్ నాయకత్వంలో ఆరుగురు సభ్యుల ప్రపంచ బ్యాంక్ బృందం పిరబ్బుడి చీఫ్ ఇంజనీర్ మురారి పర్యటనతో కలసి గోదావరి బరాజ్‌ను సందర్శించారు. [illegible] దంతోసహా బరాజ్ నిర్మాణం పూర్తిచేయాలని ఆర్థికం సలహా ఇచ్చినదని మంత్రి చెప్పారు. బరాజ్ నిర్మాణానే ఉన్నదని నిపుణులు అన్నారు. బరాజ్ నిర్మాణాన్ని నాలుగు భాగాలుగా విభజించారు. అవి రాజాలి, రవిశేఖరం, విశ్వేశ్వరం, మద్దూరు.

ప్రపంచబ్యాంక్ నిపుణులబృందం నేడు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతో ఇక్కడ చర్చలు జరిపినది. 20వ తేదీన ఢిల్లీలో కేంద్ర పభుత్వ అధికారులతో వారు చర్చలు జరుపుతారు. ఈ చర్చలలో శ్రీకృష్ణమూర్తి నాయుడు, కొందరు రాష్ట్ర ప్రభుత్వాధికారులుకూడా పాల్గొంటారు.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి మార్గాలను పరకాలనుగూర్చి కూడా శ్రీకృష్ణమూర్తి నాయుడు కేంద్ర మంత్రులతోను అధికారులతోనూ చర్చిస్తారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి అవసరమయిన మైనర్ ఇరిగేషన్, లిఫ్టు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలను గూర్చి రసాయనిక ఎరువుల అవసరాన్ని గూర్చి ప్రతిపాదనలు పంపవలసినదిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరినదని ఆయన చెప్పారు.

పస్తుతం నిర్మాణంలోఉన్న మైనర్ ఇరిగేషన్ పథకాలను పూర్తిచేయడానికి 18 కోట రూపాయలు అవసరమని 137 లిఫ్టిరిగేషన్ పథకాలలోను కొన్నిటి పని ప్రారంభించారని మంత్రి చెప్పారు.

ఆకిఫ్ పంట కాలంలో 8 లక్షల 80 వేల టన్నుల నైట్రోజన్ ఎరువులు అవసరం కాగా కేంద్ర ప్రభుత్వం లక్ష 24 వేల టన్నులు మాత్రమే కేటాయించినదని ఆయన అన్నారు. రబ్బీ పంట కాలంలో రాష్ట్రానికి లక్ష 88 వేల టన్నుల ఎరువులు అవసరం కాగా లక్ష, యాభై వేల టన్నులు కేటాయించినట్లు కేంద్రాన్ని గట్టిగా కోరగలమని మంత్రి చెప్పారు.

అధికోత్పత్తి మార్గాలపై 20వ తేదీ తర్వాత కేంద్రమంత్రి చర్చలు

హైదరాబాద్, జూన్ 18

ఆహారధాన్యాల అధికోత్పత్తికి ఉద్దేశించిన పథకాలపై రాష్ట్రానికి ముఖ్యమంత్రులు అలి పాయం తెలుసుకోవడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీఅహమ్మద్ వారితో విడివిడిగా సంభాషణలు జరుపుతారు. ఈనెల 20న ఆయన సంభాషణలు ప్రారంభిస్తారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు తరపున మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఈ సంభాషణలో పాల్గొంటారు.

మైనర్ ఇరిగేషన్, లిఫ్టు ఇరిగేషన్, విద్యుత్ సరఫరా, ఎరువులు తదితర అంశాలు సంభాషణలలో ప్రస్తావనకు వస్తాయని శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

రాష్ట్రంలో అసహ్యకరంగా ఉండి పోయిన మైనర్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేయడానికి 16 కోట్ల రూపాయల అవసరమని 137 లిఫ్టిరిగేషన్ పథకాలు మూలబడి ఉన్నాయనీ ఆయన చెప్పారు.

29లోగా రిజిస్టరైన సెన్సులు పునరుద్ధరణకు సలహా

హైదరాబాద్, జూన్ 18

సైకిల్ రిక్షాల లైసెన్సులు పునరుద్ధరించడానికి ఈ నెల 29వ తేదీ ఆఖరు గడువు అపరాధరుసుంతో వచ్చే సెప్టెంబర్ 27వ తేదీవరకు కూడా రిన్యూ చేసుకోవచ్చు.

సెప్టెంబర్ 27లోగా పునరుద్ధరించలేక పోయినట్లయితే లైసెన్సులు రద్దుచేసామని నగరపోలీస్ కమిషనర్ శ్రీ పి. వి. కృష్ణమాచార్యులు నేడొక పకటనలో రిక్షా యజమానులను హెచ్చరించారు. ఇ తరుకు రిజిస్టర్ లైసెన్సులు రిన్యూ చేసుకోనికూడా రిక్షాలెవరు వెంటనే రిన్యూ చేసుకోవాలని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

మరో ఐదేళ్ళు డ్రైయినేజి సెస్సు విధించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 18

కృష్ణా, గోదావరి జిల్లాలలోని రైతులపై డ్రైయినేజి సెస్సును మరో ఐదు సంవత్సరాలపాటు విధించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారవర్గాల ద్వారా నేడిక్కడ తెలియవచ్చినది.

ఈ విషయంలో ఇంతవరకు ఒక నిర్ణయం గ్రహించలేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులకు చెప్పినప్పటికి, సెస్సు విధింపు మరో ఐదుసంవత్సరాలపాటు కొనసాగించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే బిల్లును అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తున్నది.

ఈ సంవత్సరంతోసహా గత ఆరేళ్ళ నుండి డ్రైయినేజిసెస్సు వసూలు చేస్తున్నారు. ఇంతవరకు లక్ష్యంగా పెట్టుకున్న 20 కోట్ల రూపాయలలోను 18 కోట్ల రూపాయలు వసూలుచేసారు. ఈ మొత్తాన్ని కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలో డ్రైయినేజి పనులకోసం వినియోగిస్తారు. ఈ పనులకు 88 కోట్లు అవసరం కాగలదని అంచనావేసారు. అయితే ఇంతవరకు 20 కోట్లు మాత్రమే ఖర్చుచేసారు. ఈ సెస్సును మరి ఇదేళ్ళు పొడిగించడంవల్ల ప్రభుత్వం 17 కోట్ల రూపాయలు వసూలు చేయగలదని అంచనా.

బంగ్లానాయకులకు రాష్ట్రపతి విందు

ఢాకా జూన్ 18 (పి.టి.ఐ)

భారత బంగ్లాదేశాల మైత్రీఒప్పందాలవల్ల ఆవిర్భవించినది కాదనీ ఇరు దేశాల ఆలోచనా విధానం. ప్రజల జీవితాలను సుసంపన్నం చెయ్యడానికి అనుసరించే పద్ధతులు ఒకటిగా ఉండడమే మైత్రికి నిజమైన పాతిపదిక అని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

బంగాదేశ్ అధ్యక్షుడు మహమ్మదుల్లా, పధాని షేక్ ముజీబ్ గౌరవార్థం రాష్ట్రపతి విందు ఏర్పాటు చేశారు.

విందుసమావేశంలో శ్రీ గిరి పసంగిస్తూ భారత బంగ్లాదేశ్ ప్రజల మధ్య వివిధ స్థాయిలో ఉన్న స్నేహాన సంబంధాలవల్ల ఇరుదేశాల మైత్రికి దృఢమైన పునాది ఏర్పడిందని చెప్పారు. వారి మైత్రికి వివిధ రంగాలలో స్పష్టమైన రూపం ఏర్పడిందని, ఇది ఇరు దేశాలవారికి ఆనంద దాయకమూ, గర్వకారణమూ అయిన విషయమని రాష్ట్రపతి అన్నారు.

ఇరుదేశాల మైత్రికి అంతర్జాతీయ దశలో కాని, లక్ష్యం విషయంలో కాని ప్రేరణశక్తి మానవతావాద దృక్పథమేనని ఆయన వివరించారు.

ఆక్రమిత కాశ్మీర్ విలీన ప్రయత్నం తగదు

పాకిస్తాన్‌కు షేక్ అబ్దుల్లా హెచ్చరిక

శ్రీనగర్ జూన్ 18 (పి.టి.ఐ)

ఆక్రమిత కాశ్మీరును పాకిస్తాన్‌లో విలీనం చేసుకొనే యత్నాలకు తలపడవద్దని పాకిస్తాన్‌ను షేక్ అబ్దుల్లా హెచ్చరించారు.

ఇక్కడికి సమీపంలోని రాయికున్ వద్ద నిన్న సాయంత్రం ఒక బహిరంగ సభలో పరోక్షంగా ఆయన పై విధంగా హెచ్చరించారు.

"స్వాతంత్రకాశ్మీర్ కాశ్మీర్ ప్రజలపక్షాలను పాకిస్తాన్ బలపరుస్తుంది. అయితే ఆదరణలో మాత్రం వ్యతిరేకించి ఆక్రమిత ప్రాంతాల (కాశ్మీర్‌ను తమ దేశంలో భాగంగా చేసుకోవడానికి పాకిస్తాన్ యత్నించడమే దానికి నిదర్శనం" అని ఆయన అన్నారు.

మేము పూర్తిగా కళ్ళు తెరవడాము ఏమి జరుగుతున్నదో మాకు తెలుసు' అనే విషయాన్ని పాకిస్తాన్ పాలకులు గమనించడం మంచిదని ఆయనఅన్నారు. వచ్చే సమ్మరు ఐరకలా, ఆక్రమిత కాశ్మీర్‌కు ప్రమాదకర సభ్యులతో కూడిన కాన్ఫరెన్సు 43 మంది సభ్యులతోకూడిన అసెంబ్లీని ఎన్నుకోవలయాలని పాకిస్తాన్ ఇటీవల నైనా కొన్నిసార్లయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ఆ విధంగా అన్నట్టు కనిపిస్తున్నది.

కాశ్మీర్ ప్రజల పక్షంలోను పాకిస్తాన్ ప్రజలూ బలపరుస్తుంటే కాశ్మీర్ సమస్య అనేదే ఉండేది కాదని ఆయన అన్నారు.

"1947 లో పాకిస్తాన్ మనపై దాడి చేసింది. ఆ దాడి తరువాతనే మనకు బలపరుస్తున్నట్టు రేడియోలో ప్రచారాలు పారంభించింది. అంతకు ముందెన్నడూ మనను బలపరుస్తూ ఒక మాట కూడా మాట్లాడలేదు. ఇండియా మాత్రం అప్పుడు ఆ విధంగా చేయలేదు" అని ఆయన అన్నారు.

అయితే ఆ తరువాత "1965 లో ఇండియాకూడా తన బాధ్యతలను ఉల్లంఘించింది" అని ఆయన చెప్పారు. 1965వ సంవత్సరంలోనే ఆయనను పదవీచ్యుతుని చేసారు.

ఆవిధంగా ఆ రెండు దేశాలూ తమతమ పయోజనాలకు, లాభాలకూ మనను ఉపయోగించుకున్నాయ"ని ఆయన వివరించారు.

ఇండియాకానీ, పాకిస్తాన్‌కానీ కిష్టవాలు మనకు ఒద్దు దేర్చలేవనీ. స్వయం కృషి ద్వారానే మనకు వలసిన మార్గాన్ని నిర్ణయించుకోవలసి ఉంటుందనే విషయాన్ని కాశ్మీర్ ప్రజలు గుర్తించడం అవసరమని ఆయన చెప్పారు.

"భారత పాకిస్తాన్‌లు రెండూ కాశ్మీర్ తమదేనంటున్నాయి. కాని కాశ్మీర్ ప్రజలదే కాశ్మీర్"అని షేక్ అబ్దుల్లా పకటించారు.

శ్రీనగర్ బాన్‌పిండి రోడ్డు మార్గంలో వాకపోకలకు మళ్ళీ అవకాశం కల్పించాలని పెటిషనర్ ఎం. నాయకుకు పీర్జాకు అప్పటికే కోర్టుకూడా తీర్పు తనదేనంటూ మాటలతో అమలు చెప్పడంలేదని, ఆ పాత మార్గం ద్వారా బాటిళ్ళాన్ని పునరుద్ధరించాలనేదే తమ అభిమతమని ఆయన వివరించారు.

కాశ్మీర్ సమస్య నేడు అత్యంత క్లిష్ట దశలో ఉన్నదని ప్రజలు అపమత్తంగా ఉండాలనీ వదంతులను నమ్మరాదనీ ఆయన విజ్ఞప్తి చేసారు.

చైనా అణు పరీక్ష నిరసన

టోక్యో, జూన్ 18 (పి.టి.ఐ)

చైనా అణ్వస్త్రపరీక్ష పట్ల జపాన్ నేడు తీవ్రవిచారం వ్యక్తం చేసింది. ఆపరీక్షవల్ల పత్యక్షంగా లేక పరోక్షంగా జపాన్ ప్రజలకు కలిగే హాని కంటే చైనా పభుత్వం నుండి పరిహారంకోరే హక్కును అలాగే ఉంచుకొంటున్నట్టు జపాన్ పభుత్వం నేడు ఒక పకటనలో తెలిపింది.

అణ్వస్త్ర పరీక్షలకు నిలుపనే స్వస్తి చెప్పవలసిందిగా జపాన్ అభ్యర్థన పకటించింది.

చైనా అణ్వస్త్రపరీక్షపట్ల హిరోషిమాలో నేడు నిరసన పదర్శనలు జరిగాయి.

అణ్వస్త్ర పరీక్ష జరపడంపట్ల చైనా, ఫ్రాన్సులకు అధికారికంగా అసంతృప్తి తెలపడానికి నిర్ణయం చేసినట్టు ఆస్ట్రేలియా పధాని విట్లామ్ తెలిపారని కాన్‌బెరానుండి యు.పి.ఐ. విలేకరి పంపారు.

పసరుల వినియోగానికి అలీన దేశాలమధ్య సహకారం

బంగ్లాదేశ్ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి గిరి సూచన

ఢాకా జూన్ 18 (పి.టి.ఐ)

అలీన దేశాల మధ్య సన్నిహిత సహకారం ఉండి విదేశీ ఒత్తిడులను పతిఘటించగలవని రాష్ట్రపతి వి. వి. గిరి పకటించారు.

అల్జీరియా, లిబియా, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పతేక సమావేశంలోనూ కూడించిన మార్గాలలో అభివృద్ధి సాధించలేనిది ఆర్థికాభివృద్ధి పెంచడానికి ఉమ్మడి కృషిచేయడానికి బంగ్లాదేశ్ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఇతర రంగాలలోవలెనే ఈ కర్తవ్య నిర్వహణలోకూడా బంగ్లాదేశ్‌తో సహకరించగలమనీ, "మనపరస్పర సహకారంవల్ల విజయావకాశాలు హెచ్చుతాయ"ని ఆయన అన్నారు.

మరదృష్టవశాత్తు సైనికశక్తివిజృంభించి గొప్పగా చూడదగిన శతాబ్దాల తరబడి వస్తున్నదనీ "శాంతి, సుహృద్భావం, మానవతా లక్షణాలకే మనతరువు దేశాలలోనూ అత్యంత విలువ ఇస్తాము కాబట్టి, అదిమనకు నిజంగా గర్వకారణమని భావిస్తున్నాని రాష్ట్రపతి అన్నారు.

వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్లనుండి వెళ్ళానికి సాంకేతిక రంగాలవరకూ కల అనేకరంగాలలో భారత, బంగ్లాదేశ్‌ల మధ్యకల సహకార సంబంధాలకే రాష్ట్రపతి వి. వి. గిరి తమ ప్రసంగంలో ప్రాధాన్యత ఇచ్చారు.

సౌర్వభౌమాధికారాలకల దేశాలైనంత మాత్రాన రాజకీయ కృతిమంగా హద్దులుగీసుకుని పరస్పరం సహకరించుకోకపోవడం అనీతియాన్నదమవుతుందనీ, పరస్పరం సహకరించుకుంటేనే "మన సౌర్వభౌమాధికారత్వానికి ఆటంకమాత్రం భంగం కాకుండా మనదేశాల ప్రజలకు సుఖసంతోషాలతోకూడిన భవితవ్యాన్ని నిర్మించగలమని ఆయన చెప్పారు.

విదేశీ వ్యవహారాలకు సంబంధించి బంగ్లాదేశ్ బ్రహ్మాండమైన విజయం సాధించినదనే, అలీనత, శాంతియ సహజీవన

(మిగతా 2వ పేజీలో)

సేఠ్ గోవిందదాస్ కాలధర్మం

బొంబాయి, జూన్ 18 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్ పభుత్వంలో ఉపమంత్రి శ్రీ గోవిందదాస్ పెద్ద కుమారుడు శ్రీ మన్మోహనదాస్, గత రాత్రి నుండి అపస్మారకస్థితిలో ఉన్నారని నేటి ఉదయం 8 గంటల 50 నిముషాలకు మరణించారని చెప్పారు.

శ్రీ గోవిందదాస్‌కు గతఆదివారంన్యుమోనియా వచ్చినది. గత రాత్రి ఆయన పరిస్థితి బాగా క్షీణించినది. శ్రీగోవిందదాస్‌కు వచ్చే విజయదశమి నాటికి 78 సంవత్సరాలు నిండుతాయి. శ్రీ గోవిందదాస్ కన్నుమూసినప్పుడు ఆయన చెంత శ్రీ మన్మోహనదాస్, గోవిందదాస్ సతీమణి, ఐదుగురు, మిత్రులు ఉన్నారు.

మేనెల 19న తేదీ నుండి సేఠ్ గోవిందదాస్ బొంబాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మే నెల 29వ తేదీన బొంబాయి ఎముక విరిగినందుకు ఆపరేషన్ చేశారు. ఆ తరువాత ఆయన బాగా కోలుకున్నారు. త్వరలోనే ఆసుపత్రి నుండి విడుదల కాగలరని అందరూ అనుకొంటున్నారు.

ఆపరేషన్ విజయవంతమైనదని ఆపరేషన్‌కు, ఆదివారం రాత్రి ఆయనకు న్యుమోనియా రావడానికి సంబంధం లేదని ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యులు గత రాత్రి చెప్పారు. ఆయన పరిస్థితి విషమించినదని ఫిజిషియన్లు నేటి ఉదయం చెప్పారు.

సేఠ్ గోవిందదాస్ భౌతిక కాయాన్ని విమానంలో భోపాల్‌కు తీసుకు వెళ్ళడం జరుగుతున్నారు. అక్కడ నుండి జబల్‌పూర్‌కు తీసుకు వెళ్ళి అంత్యక్రియలు జరిపించడానికి ఏర్పాట్లు చేసారు.

స్వర్గీయ గోవిందదాస్‌కు ఇద్దరు కుమారులుకూడా ఉన్నారు. ఆయన రెండవ కుమారుడు శ్రీ జగ్మోహనదాస్ 1964 జూలై 16న

పంచాంగం

బుధవారం, జూన్ 19

శ్రీమన్మన్మథ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ తదుర్దశి. మధ్యాహ్నం గం. 1–32 నిం॥ వరకు తదుపరి అమావాస్య, రోహిణి మధ్యాహ్నం గం॥ 3–27 నిం॥ వరకు, తర్వాత పౌర్ణమి ఉదయం గం. 8–05 నిం॥ నుండి గం॥ 9–38 నిం॥ వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయం కొత్త వ్యాపారముల పారంభములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకు శుభముకాదు

శుద్ధ మధ్యాహ్న సాయం సమయములు శ్రీరంగ సంబంధ విషయములకూ, ఖరీరంగ సఫలకూ శుభముకాదు

వ్యాపార రంగం:– నిండి బంగారములు, సొకులు షేర ధరతగ్గును మూసెలు, మూసెగింజలు, పత్తి జనవరి యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, జూన్ 19

'ఛాయాగ్రహ' పార్టీ

దేశంలో రెండు కాంగ్రెస్‌పార్టీలున్నాయి. అధికారంలోఉన్న పార్టీ అందరికీ తెలుసు 1969 చీలిక అనంతరం దేశంలో ప్రతిపక్ష కాంగ్రెస్ అనేది ఒకటి అవతరించింది. అదొక విశ్వామిత్ర సృష్టి. దానికి కూడా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కమిటీలు మొదలైన హంగులున్నీ ఉన్నాయి. దాని నిండా నాయకులే ఉన్నారుకాని, కార్యకర్తలూ, అనుయాయులూ ఎవరూ కనబడరు, దాని నామాంతరం సంస్థా కాంగ్రెస్, క్రిందటి వారంలో దాని ఎ. ఐ. సి.సి. మహాసభలు కలకత్తాలో జరిగాయి. సంస్థా కాంగ్రెస్ ప్రసిడెంటు శ్రీ అశోక్‌మెహతా గారు, సమావేశం ముగింపు రోజున "మేము ఒక నిస్పృహ చెందిన నాయకులమూరా అని ఎవరైనా అనుకుంటే పొరపాటు" అన్నారు. దీనినే శుభాలు తడుముకొనడం అంటారు. కలకత్తాసమావేశంవల్ల పార్టీకి తిరిగి ఆత్మ విశ్వాసం ఏర్పడిందట. అంటే అంతకు పూర్వం లేదనేభావం కదా! కోల్పోయిన విశ్వాసం తిరిగి లభించినంతటి విశేషం ఆ సమావేశంలో ఏం జరిగిందీ! సమావేశంలో ముచ్చటగా మూడు తీర్మానాలు ఆమోదించారు. ఒకటి బీహార్ ఆందోళనకు సంబంధించింది. దానిని సంస్థా కాంగ్రెస్ పూర్తిగా బలపరచింది. ఎన్నికల విధానంలో మౌలికమైన మార్పులను కోరుతూ, 18 సంవత్సరాలు నిండినవారికి సహితం వోటింగ్ హక్కు ఉండాలని తీర్మానించారు. మూడవ తీర్మానం పార్టీ పునర్నిర్మాణానికిసంబంధించింది. సమావేశం జరిగింది, పెద్దలందరూ గుమిగూడారు, బాగుందికాని వాళ్ళ ఆశయాలేమిటో కార్యక్రమం ఏమిటో స్పష్టంగా వారికే తెలియదు పెద్దలందరూ వయస్సు మీరినవారు. చిరకాలం పాటు రాజకీయ రంగంలో పనిచేసి రకరకాల ఉన్నతపదవులు అనుభవించి ప్రస్తుతం తీరికగా కూర్చున్నవాళ్ళు. కడచినఐదేళ్లలోనూ జాతీయ రాజకీయ రంగంలో బ్రహ్మాండమైన పరిణామాలు వచ్చాయి చరిత్ర ముందుకుపోయింది. ఈ పెద్దలు వెనుకపడ్డారు. అన్నివిధాలా అలసిపోయారు. అనుభవించవలసినవన్నీ అనుభవించారు. దేశానికి వాళ్ళ ధోరణిలో వాళ్ళు కొంతసేవ చేశారు ఇకనైనా రాజకీయ రంగంనుండి విశ్రాంతి తీసుకుంటే అన్ని విధాలా బాగుంటుంది. అదొక్కటేవాళ్ల దేశానికి చేయదగిన ఆఖరిసేవ. రెండు కాంగ్రెసులనేవి ఊహించడానికి కూడా అసంతర్భంగా ఉంటుంది. సంస్థా కాంగ్రెస్ పేరిట చెలామణి అవుతున్న పెద్దలందరూ ఒక భ్రాంతిని అంటిపెట్టుకొని గతంలో జీవిస్తున్నారు వాళ్ళకు వర్తమానం లేదు, భవితవ్యం అంతకంటే ఉండబోదు.

శ్రీ కామరాజ్ నాయకత్వంలోని తమిళనాడుసంస్థాకాంగ్రెస్ వర్గంవారు మూలపార్టీనుండి ఇంచుమించు విడిపోయినట్టే లెక్క. ఇ,కా సంస్థా కాంగ్రెసు అనేది కొనసాగడం నిరర్థకమని కామరాజ్ గ్రహించి ప్రధాని ఇందిరాగాంధీగారితో రాజీ పడారు. పార్టీలోమురార్జీదేశాయి గారొక్కరే ఇంకా అగ్రనాయకుడుగా చెలామణిఅవుతున్నారు. ఐతే ఆయన గత కాలానికి ప్రతినిధి. ఆయన ఏ విజ్ఞవకు చిహ్నంగా ఇంకా నిలబడారో వాటి అగత్యం నేడు తీరిపోయింది. ఐనా ఆయన పదవీ రాజకీయరంగంలోకి ప్రవేశించాలని ప్రాకులాడుతున్నారు. దేశానికి ధైర్యమైన నాయకత్వాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇవ్వగలిగితే ఆ మెతో సహకరించడానికి ఇప్పటికీ సిద్ధమేనని మురార్జీగారు ఘనంగా ప్రకటించారు. ఆయన సహకారం కావలసిన రోజున శ్రీమతి గాంధీగారు తప్పకండా అడుగుతారు. ఈలోగా ఆయనకుతావత్రయం దేనికి? పాత వ్యవస్థ హరించిపోయింది.అందుకేతమకర్తవ్యం ఏమిటో తెలియని సంస్థా కాంగ్రెస్ నాయకులు కొత్తఆలోచనలు లేకభారీఎత్తున సత్యాగ్రహోద్యమం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. పార్టీని "సత్యాగ్రహుల" పార్టీగా మారుస్తారట, జాతీయతఉద్యమాలు నడుపుతారట. వచ్చే అక్టోబర్ రెండవ తేదీలోగా ఒక లక్ష మంది సత్యాగ్రహులున్ని చేర్చుకుంటారట. వాళ్ళు పిలుపునందుకొనే వారెవరో తెలియదు యువతరాన్ని వాళ్ళు ఆకర్షించడం అసాధ్యం. యువతను ఉత్తేజపరచడం అటుంచి తమ పార్టీకి చెందిన శాసన సభ్యుల్ని శాసించగలిగితే అదే చాలు. బీహార్ అసెంబ్లీలోని తమపార్టీ సభ్యులందరూ రాజీనామా చేయాలని సంస్థా కాంగ్రెస్ ఆదేశించింది, వాళ్ళు నిరాకరిస్తున్నారు. సంస్థాకాంగ్రెస్ బీహార్ శాఖ అధిపతి శ్రీ ఎస్. ఎస్. మిశ్రాగారు పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమపార్టీ ఎం.ఎల్. ఏ.లు రాజీనామా చేయవలసిన అవసరం ఎంతమాత్రములేదని ఖచ్చితంగా చెప్పేశారు. అటువంటి కలగూరగంప పార్టీ దేశానికి కొత్తమార్గం చూపించడానికి ప్రయత్నించడం హాస్యాస్పదం.

దేశంలో సర్వత్ర అన్నిరంగాలలోనూ వ్యాపించిన అవినీతిని అరికట్టడానికి దేశప్రజలందరూ బ్రహ్మాండమైన సత్యాగ్రహం జరుపాలని మురార్జీదేశాయిగారు పిలుపు నిచ్చారు. ఆ సత్యాగ్రహం ఏ రకంగా జరుపాలి? నాయకత్వంవహించే వారెవరు? ఇవాళ్ళ దేశంనిండా రకరకాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. వాటికి మురార్జీదేశాయి సంకల్పించిన దానికి వ్యత్యాసం ఏమిటో తెలియాలికదా? శాంతియుత సత్యాగ్రహం అనగానే సరికాదు. గాంధీయుగం ఎన్నడో అంతరించింది. సంస్థా కాంగ్రెస్‌లో ఇవాళ ఎవరూ గాంధీలు లేరు. దేశాన్ని రకరకాల అరిష్టాలు పీడిస్తున్నమాట వాస్తవమేకాని వాటికి పరిష్కారాలు తనుగొనే శక్తి ఈ వృద్ధ నాయకులకు ఎవరికీలేదు. నిజానికి సంస్థా కాంగ్రెస్‌అనేదిప్రత్యేకవ్యక్తిత్వం కల రాజకీయపార్టికాదు.కాంగ్రెస్ నుండి జారిపోయినఒకముక్క. అందుకనే ఇంకా కాంగ్రెస్ పేరునే అంటిపెట్టుకొనిరాంగ్రెస్‌నే అనుకరిస్తున్నారు ఒక విలక్షణమైన రాజకీయ పార్టీగా వ్యవహరించాలనే పట్టుదల వాళ్ళకుంటే వెంటనే పార్టీని రద్దు చేసుకొని ప్రత్యేకమైన కార్యక్రమంతో, కాంగ్రెస్ వాసనలు ఏమాత్రం లేకండా విస్తృత ప్రాతిపదికపైన ఒక కొత్త పార్టీ నెలకొల్పి ప్రజలముందుకు రావాలి. అంతేకాని కాంగ్రెస్‌ఛాయాగ్రహంవలె వ్యవహరించడం వృధాశ్రమ. కాంగ్రెస్ ఆశయాలను వ్యతిరేకించదలచుకొన్న రాజాజీఆనాడు 1959లో క్రొత్తగా "స్వతంత్ర పార్టీ" నెలకొల్పారుగానికాంగ్రెస్ పేరును వాడుకొని విశ్వామిత్ర సృష్టి చేయలేదు కొత్తపార్టీ నెలకొల్పాలి లేదా కాలం తెచ్చిన మార్పులను సహృదయతతో అంగీకరించి రాజకీయ రంగం నుండి వైదొలగి హాయిగా విశ్రాంతి తీసుకోవాలి.

బి. ఎ. పార్టు-II పరీక్షాఫలితాలు

HYDERABAD, June 18

Following is the Provisional List of successful candidates in B A Part II Examination of Osmania University held in April/May 1974

FIRST DIVISION IN ORDER OF MERIT

32047 — Androosia Osman Aidroos (University College for Women, Hyderabad),
27207 — Shahnaz Begum (Private Candidate),
33189 — Shafeeq Ahmed (Nizam College, Hyderabad) and 32907 32052 32913

SECOND DIVISION

25329 42 48 506 655 71 727 59 60 67 844 80
26117
27044 75 76 77 78 79 80 81 83 84 108 48 50 86 204 17 21 22 77 353 54 62 81 83 89 97 409 10 541 611 14 16 20 22 26 42 62 63 64 764 66 69
28014 52 63 321
29244 50
32002 03 04 07 08 09 12 13 14 16 18 20 21 23 24 25 26 28 29 30 31 32 33 34 38 39 40 41 43 44 49 50 51 53 54 55 56 57 58 61 66 67 70 71 72 78 107 10 12 19 23 46 80 201 20 21 23 25 26 28 32 33 35 81 83 319 20 25 26 27 28 29 30 36 37 38 41 45 46 48 49 54 57 58 63 416 65 81 84 85 87 539 49 56 65 600 36 42 44 49 706 10 15 16 17 19 20 21 23 24 25 26 27 28 29 30 31 32 33 35 42 44 45 48 51 53 55 61 66 68 71 72 76 81 82 86 87 91 96 801 07 12 14 15 16 18 19 21 22 25 28 29 30 82 84 97 98 99 905 06 10 12 14 16 17 18 25 27 93
33086 156 63 70 84 85 86 88 90 91 97 200 01 03 04 05 07 09 10 21 22 23 26 35 44 45 46 47 49 50 51 53 56 61 66 83 84 302 03 65 661 62 64 66 72 79 769 878 79 82 903 34085 86 88 94 96 102 04 07 10 11 12 354 63 403 37 516
60405

PASS DIVISION

25001 08 10 34 35 37 38 39 40 43 44 45 46 48 49 51 52 53 54 55 57 60 61 62 63 64 65 67 68 69 72 73 74 79 80 82 84 88 90 95 104 11 15 16 22 27 29 36 58 59 62 63 64 67 68 71 72 74 76 77 78 79 80 82 83 85 86 87 88 91 93 95 97 277 79 80 84 88 90 93 302 04 05 08 09 10 11 12 13 14 16 18 19 20 21 24 25 26 27 31 32 33 34 36 37 43 44 45 49 50 52 56 65 77 78 80 81 82 84 85 91 95 96 97 98 99 400 01 03 04 05 06 09 10 12 14 16 17 18 19 20 21 22 23 25 28 30 31 33 34 35 36 37 39 40 43 44 45 46 47 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 511 13 15 16 18 19 21 22 23 24 25 26 28 30 32 33 34 35 37 40 42 44 45 46 48 50 53 54 57 58 60 61 68 69 70 71 73 76 77 79 80 81 87 88 89 91 92 93 94 96 98 99 600 02 03 05 06 07 08 09 10 12 13 14 15 17 19 25 24 25 28 30 32 33 34 35 36 37 38 39 40 41 42 43 45 47 48 49 50 53 67 68 69 72 73 75 76 78 79 80 81 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 701 02 03 04 05 06 07 08 10 11 17 14 15 17 18 19 20 21 22 23 24 25 26 28 30 31 32 33 34 35 37 39 40 42 43 44 45 48 49 50 51 52 53 54 55 56 57 58 61 62 63 64 65 66 68 96 98 99 801 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 19 20 21 23 24 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 42 43 46 47 49 50 51 52 53 59 60 61 62 63 64 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 81 82 83 84 26002 03 04 08 11 14 15 19 20 21 22 23 25 26 27 29 33 34 35 37 38 39 40 41 42 45 46 47 48 50 51 53 54 55 56 57 58 60 61 64 65 66 67 69 70 72 73 74 75 76 77 78 80 81 82 83 84 87 88 89 90 91 92 94 95 96 97 98 100 02 05 06 07 08 09 11 12 13 19 21 25 26 29 30 31 34 37 39 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 65 70 71 72 73 74 75 76 77 80 82 84 86 87 88 89 90 92 93 94 97 98 99 201 02 03 11 12 14 15 19 20 27 29 33 36 37 42 45 54 56 57 58 64 67 71 308 09 10 13 21 22 24 25 37 38 41 52 66 67 68 70 72 77 80 82 86 88 90 98 400 04 12 14 24 27 30 34 36 41 42 46 47 48 49 54 57 70 71 72 75 77 79 80 81 82 83 86 87 88 89 90 92 93 94 95 96 99 500 04 05 06 07 08 11 12 13 14 17 20 22 23 27 32 34 35 36 38 40 42 43 44 46 47 48 49 51 52 53 54 55 56 57 58 59 60 61 62 65 66 67 68 69 71 72 80 82 83 84 95 96 97 98 99 500 03 08 11 14 15 16 17 18 19 21 24 26 27 29 30 31 32 33 34 36 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 601 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 700 01 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 800 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 900 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 990 91 92 94 95 96 98
